ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.10.2023 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో టాంజానియా అధ్యక్షురాలు డాక్టర్ సామియా సులుహు హసన్ కు స్వాగతం పలికారు.
2. ఇజ్రాయెల్ పై ఉగ్రవాద సంస్థ హమాస్ జరిపిన దాడులను అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, ఇటలీ దేశాలు ఖండించాయి.
3. రక్షణశాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్ ఇటలీ, ఫ్రాన్స్ దేశాల్లో నాలుగురోజుల పర్యటనకై బయలుదేరి వెళ్ళారు.
4. కేంద్ర హోం మంత్రి అమిత్ షా - ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో జరిగే ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు, హైదరాబాద్ లో మేధావి వర్గంతో సమావేశమవుతారు.
5. ఆసియా క్రీడలు 2022లో పాల్గొన్న భారత అథ్లెట్ల బృందంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో సంభాషిస్తారు.

-----------

**PREZ-TANZANIA PREZ**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో టాంజానియా అధ్యక్షురాలు డాక్టర్ సామియా సులుహు హసన్ కు స్వాగతం పలికారు. డాక్టర్ సామియా గౌరవార్థం రాష్ట్రపతి విందు కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ - టాంజానియాతో భారతదేశానికి శతాబ్దాలుగా ఉన్న పాత స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు, వలసవాదానికి

వ్యతిరేకంగా కలిసి పోరాటం చేసినందువల్ల ఇరు దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక , వాణిజ్య సంబంధాలు ఏర్పడి గొప్ప చరిత్ర కలిగి ఉన్నాయని అన్నారు. టాంజానియాలో 200 సంవత్సరాలకు పైగా ప్రవాస భారతీయులు జీవిస్తున్నారని ముర్ము చెప్పారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, టాంజానియా ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలలో పెట్టుబడులు, అభివృద్ధి భాగస్వామ్యం, రక్షణ , సముద్ర సహకారం తదితర అన్ని రంగాలలో సమగ్ర పురోగతి ఉందని రాష్ట్రపతి తెలిపారు.

- ఎస్ ఎస్ డి

**GLOBAL LEADERS-ISRAEL**

ఇజ్రాయెల్‌పై తీవ్రవాద సంస్థ హమాస్ జరిపిన ఆకస్మిక దాడులను ఖండిస్తూ అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, యునైటెడ్ కింగ్‌డమ్, ఇటలీ నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మనీ ఛాన్సలర్ స్కోల్జ్, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధానమంత్రి రిషి సునాక్ జారీ చేసిన ఈ సంయుక్త ప్రకటనలో హమాస్ ఉగ్రవాద చర్యలను సమర్థించడం లేదని స్పష్టం చేశారు. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ ప్రజలను ఊచకోత కోయడం, సంగీత ఉత్సవాలను ఆస్వాదిస్తున్న 200 మందికి పైగా యువకులను చంపడం, వృద్ధ మహిళలు, పిల్లలు, మొత్తం కుటుంబాలను కిడ్నాప్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆ దేశాలు స్పష్టం చేశాయి. ఇటువంటి దురాగతాలకు వ్యతిరేకంగా తమను, తమ ప్రజలను రక్షించుకునే ప్రయత్నాలకు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తున్నామని ఆ దేశాలు పేర్కొన్నాయి. పాలస్తీనా ప్రజల న్యాయబద్ధమైన ఆకాంక్షలను తాము గుర్తిస్తామని, అయితే పాలస్తీనా ప్రజలకు మరింత తీవ్రవాదం, రక్తపాతం మూటగడుతున్న ఉగ్రవాద సంస్థ హమాస్ ఆశలను ఖండిస్తున్నామని ప్రపంచ నాయకులు స్పష్టం చేశారు.

- ఎస్ ఎస్ డి

**EVE RAJNATH VISIT**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటలీ, ఫ్రాన్స్ దేశాల్లో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరి వెళ్ళారు. మొదటగా రాజ్‌నాథ్ సింగ్ - ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టోతో - రోమ్‌లో సమావేశం అవుతారు. మార్చి 2023లో ఇటాలీ ప్రధానమంత్రి - భారతదేశంలో జరిపిన పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యానికి దారి తీశాయి. పర్యటన రెండవ దశలో రాజ్‌నాథ్ సింగ్ - పారిస్‌లో ఫ్రాన్స్ రక్షణ మంత్రి సెబాస్టియన్ లెకోర్నుతో 5వ వార్షిక రక్షణ చర్చలు జరుపుతారు. భారతదేశం, ఫ్రాన్స్ దేశాలు ఇటీవల 25 సంవత్సరాల వ్యూహాత్మక భాగస్వామ్య ఉత్సవాలు జరుపుకున్నాయి. రెండు దేశాలు ముఖ్యమైన పారిశ్రామిక సహకారంతో సహా విస్తృతమైన, ద్వైపాక్షిక, రక్షణ సంబంధాలు కలిగి ఉన్నాయి. రోమ్, పారిస్ రెండింటిలోనూ - పారిశ్రామిక సహకారానికి వీలున్న అవకాశాల గురించి చర్చించడానికి రక్షణశాఖ మంత్రి - పరిశ్రమ CEOలు , సీనియర్ ప్రతినిధులతో కూడా రాజ్‌నాథ్ సింగ్ సంభాషిస్తారు.

- -ఎన్ ఎస్ డి

**AMIT SHAH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా - ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో జరిగే ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు, హైదరాబాద్ లో మేధావి వర్గంతో సమావేశమవుతారు. మధ్యాహ్నం బహిరంగ సభలో పాల్గొన్న తర్వాత అమిత్ షా - హైదరాబాద్ వచ్చి, సాయంత్రం మేధావుల సమావేశంలో పాల్గొంటారని రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరఫున ప్రచారంలో పలువురు సీనియర్ నాయకులు పాల్గొంటారని భావిస్తున్నారు.

- PN

**సిక్కిం డిజాస్టర్**

సిక్కింలో, ఆకస్మిక వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 10 మంది సైనిక సిబ్బందితో సహా 34 కి చేరుకుంది. 105 మంది ఇంకా కనిపించడం లేదని , జాడ తెలియకుండా పోయిన

సైనికుల కోసం భారత సైన్యానికి చెందిన త్రిశక్తి కార్ప్స్ దళం అన్వేషణ కొనసాగిస్తున్నాయని సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ  తెలిపింది. ఇలావుండగా జాతీయ సంక్షోభ నివారణ కమిటీ నిన్న కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా అధ్యక్షతన సిక్కింలో పరిస్థితిని సమీక్షించింది. ఈ సమావేశంలో, సిక్కిం ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో రహదారి పునరుద్ధరణ చేపట్టినట్లు తెలియజేశారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడినందున, ఒంటరిగా ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం సాధ్యమైందని ఆయన తెలిపారు. నిన్న 80 మందిని తరలించారు.

- ఎన్ ఎస్ డి

**స్మృతి ఇరానీ**

పిల్లల్లో పోషకాహార లోప నివారణకు ఒక పద్ధతిని కేంద్ర మహిళా శిశు అభివృద్ధిశాఖ మంత్రి స్మృతి ఇరానీ ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రారంభిస్తారు. అంగన్ వాడీల స్థాయిలో పిల్లల్లోని పోషకాహార లోపాన్ని నివారించేందుకు అవసరమైన చర్యలను ఈ పద్ధతి ద్వారా కనుగొంటారు. అలాగే పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో తగిన రక్షణ, పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం, తదనంతర సంరక్షణ మొదలైన అంశాలను చేపట్టడానికి ఈ పద్ధతి దోహదపడుతుంది.

**PM- ATHLETES MEET**

ఆసియా క్రీడలు 2022లో పాల్గొన్న భారత అథ్లెట్ల బృందంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో సంభాషిస్తారు. ఈ సందర్భంగా, ఆసియా క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులను ప్రధానమంత్రి అభినందిస్తారు. వారిని భవిష్యత్లో జరిగే పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తారు. కొద్ది రోజుల క్రితం ముగిసిన ఆసియా క్రీడలు 2022లో 28 బంగారు పతకాలతో సహా మన దేశం మొత్తం 107 పతకాలను గెలుచుకున్న సంగతి తెలిసిందే.  ఈనాటి కార్యక్రమంలో ఆసియా క్రీడల కోసం భారత జట్టులోని అథ్లెట్లు, వారి కోచ్లు, భారత ఒలింపిక్ సంఘం అధికారులు, జాతీయ క్రీడా సమాఖ్య ప్రతినిధులు పాల్గొంటారు.

**CBC-FM RADIO**

ప్రైవేట్ FM రేడియోల కోసం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ CBC ఇచ్చే వాణిజ్య ప్రకటనల రేట్లను సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సవరించింది. ఏడేళ్ల తర్వాత జరిగిన ఈ సవరణలో బేస్ రేటు 43 శాతం పెరిగింది. శ్రోతలను బట్టి, స్టేషన్‌లు ఉన్న నగరాలను బట్టి రేటు కూడా గణనీయంగా పెరుగుతుంది. ఈ పెరుగుదలతో, FM రేడియో వాణిజ్య ప్రకటన, స్థూల బేస్ రేటు రేడియో ప్రకటన పది సెకన్లకు 52 నుండి 74 రూపాయలకు పెరుగుతుంది. ఈ సర్దుబాటును ప్రస్తుత మార్కెట్ రేట్లతో సమానంగా  కొనసాగించడానికి ఉద్దేశించారు. ప్రస్తుతం దేశంలో పనిచేస్తున్న 400 కంటే ఎక్కువ కమ్యూనిటీ రేడియో స్టేషన్లకు స్థూల బేస్ రేటు పెరుగుదల ప్రయోజనకరంగా ఉంటుంది.

- ఎస్ ఎస్ డి

**WORLD POST DAY**

ఇండియా పోస్ట్ ఢిల్లీ సర్కిల్ నిన్న ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా వారం రోజుల వేడుకలను ప్రారంభించింది. ఈ సంవత్సరం ఇతివృత్తం టుగెదర్ ఫర్ ట్రస్ట్ -సురక్షితమైన , కనెక్ట్ చేయబడిన భవిష్యత్తు కోసం సహకరించడం అనే అంశంగా ఉంది. అక్టోబర్ 13 వరకు జరిగే జాతీయ తపాలా వారోత్సవంలో ఆర్థిక అక్షరాస్యత దినోత్సవం, తపాలా బిళ్ళల  సేకరణ డే, మెయిల్స్ , పార్సెల్స్ డే, అంత్యోదయ దినోత్సవాలను జరుపుకుంటారు. అక్టోబరు 11న ఫిలాటలీ  దినోత్సవం రోజున ఢిల్లీ సర్కిల్‌లోని అన్ని పోస్టల్ యూనిట్‌లు విద్యార్థులలో తపాలా బిళ్ళల  సేకరణ గురించి అభిరుచిని కల్పించేందుకు వివిధ శిక్షణా శిబిరాలు, సదస్సులు, నిర్వహిస్తారు.

ఎస్ ఎస్ డి

**CRICKET-WC-RESULT**

గత రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ICC పురుషుల వన్డే ప్రపంచకప్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 99 పరుగుల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. 323 పరుగుల విజయ లక్ష్యం

ఛేదించేందుకు  బరిలోకి దిగిన నెదర్లాండ్స్ 46.3 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌటైంది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. ఈరోజు ధర్మశాలలో ఉదయం 10.30 గంటలకు బంగ్లాదేశ్‌తో ఇంగ్లండ్ తలపడనుంది. హైదరాబాద్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి శ్రీలంక, పాకిస్థాన్ తలపడతాయి.

- ఎన్ ఎస్ డి

**KGS** **SSP-I** **09.10.2023**

**CBC-FM RADIO**

The Central Bureau of Communication CBC advertisement rates for Private FM Radios has been revised by Ministry of Information and Broacdcasting after seven years. The base rate has been increased by 43 percent. City Wise Rate for Stations also to significantly increase depending on listenership.

The new rates approved by the Ministry in the month of September 2023 includes a 43 per cent increase in the base rate taking into account the rising costs dynamics for the period of December 2015 to March 2023. With this increase, the Gross Base rate for FM radio advertisement will increase from 52 to 74 rupees per ten seconds. This adjustment is intended to maintain parity with current market rates. The increase in Gross base Rate will also be beneficial for more than 400 Community Radio Stations that are currently operational in the country.

Further building on the base rate, the Ministry has also decided to continue with the existing pricing formula for calculating City Wise rates. The pricing formula takes into various factors like city population and listenership data from the India Readership Survey IRS of 2019. Based on this formula along with the enhanced base rate almost all Private FM Radio Stations will benefit from the new recommended rates at varying percentages depending largely on their listenership giving value for both FM stations and the clients of CBC. Based on this formula the rates for 106 stations will increase by 100 per cent, a 50 to 100 per cent increase for 81 stations, and a less than 50 per cent increase for 65 stations for which listenership data is available.

The Rate Structure Committee for Private FM Radio Stations was set up by the Ministry last year to evaluate and recommend new rates which were last revised in 2015. The Committee submitted its recommendations after holdings several rounds of meetings with industry experts and stakeholders in addition to taking inputs from bodies like Association of Radio Operators of India.

The rising popularity of private FM channels in the country numbering over 380 in several Indian languages and in most States of the country has been an important platform for the Central Government to inform people about the policies and programmes of the Government to help citizens avail of the various schemes and

welfare programmes. The new rates for advertisements to be issued on private FM radio stations for the Government policies and programmes based on the recommendations of the Rate Structure Committee. This marks a significant milestone in the ongoing efforts of the Ministry to ensure a fair and sustainable pricing framework for private FM radio stations.

- **<><>ANUPAM/2048**

**KGS TSP-II 09.10.2023**

**CRICKET-WC-RESULT**

-

In Cricket, New Zealand defeated the Netherlands by 99 runs in league stage match of ICC Men's ODI World Cup in Hyderabad tonight.
Chasing a target of 323 runs, the Netherlands were all out for 223 in 46.3 overs.
Earlier, put in to bat, Black Caps posted 322 for 7 in stipulated 50 overs.
Tomorrow, England will take on Bangladesh in Dharamsala at 10.30 A.M. and Pakistan clash with Sri Lanka in Hyderabad from 2 p.m.
Meanwhile, the Indian Cricket team landed in Delhi today for its second World Cup-fixture against Afghanistan on Wednesday at Arun Jaitley Stadium. India defeated Australia by six wickets in their campaign opener in Chennai yesterday.<><>
SAP/NET/CB/2140 HRS.

-
- **PARAS TSP I 09.10.23**
-

- **WORLD POST DAY**

India Post Delhi Circle today began its week long celebrations on World Post Day. The theme this year is Together for Trust -Collaborating for a Safe and Connected Future. Financial Literacy Day, Philately Day, Mails and Parcels Day and Antyodaya Diwas will be celebrated during the National Postal Week which will take place till 13th October. On the Philately Day on 11th October various workshops and seminars will be organized by all postal units of Delhi Circle to create buzz among the students about Philately as a fascinating hobby. Delhi Circle is also planning to issue few special covers on Philately Day. 13th October will be celebrated by the postal department as Antyodaya Diwas. Delhi Circle is celebrating it as Maha Login Day in Aadhaar.
The purpose of World Post Day is to bring awareness to the Post's role in the everyday lives of people and businesses, as well as its contribution to global social and economic development. This day is celebrated each year on 9th October and was declared by the 1969 Universal Postal Congress in Tokyo as a means to mark the anniversary of the Universal Postal Union's creation in 1874.

-

<><>AISHWARYA/2256

**PARAS:MS TSP-I 09.10.2023**

**VICE ADMIRAL PENDHARKAR-OPERATION READINESS**

Vice Admiral Rajesh Pendharkar, Flag Officer Commanding-in-Chief, Eastern Naval Command reviewed the operational readiness of the Eastern Fleet at sea.
The Vice Admiral observed surface, sub-surface, air and anti-air operations of ships of the Eastern Fleet.
The highlights of the readiness inspection are unalerted exercises, successful weapon firings including anti-submarine weapon firings as well as amphibious operations.
The C-in-C ENC expressed satisfaction at the combat readiness of the Eastern Fleet to tackle maritime threats in all dimensions. He also appreciated the hard work, dedication and morale of the men and women onboard ships.

- **<><><>PADMAJA.S/VISAKHAPATNAM/MAIL/0308 HRS**

-

-

**PARAS:MS TSP-II 09.10.2023**

**GLOBAL LEADERS-ISRAEL**

The leaders of the United States, France, Germany, the United Kingdom, and Italy issued a joint statement today condemning the surprise attacks on Israel carried out by the militant group Hamas. US President Joe Biden, along with President Emmanuel Macron of France, Chancellor Scholz of Germany, Prime Minister Giorgia Meloni of Italy, and Prime Minister Risishi Sunak of the United Kingdom, stated in a joint statement that the terrorist acts of Hamas have no justification. The statement said, the world has watched in horror as Hamas terrorists massacred families in their homes, killed over 200 young people enjoying a music festival, and kidnapped elderly women, children, and entire families, who are now being held as hostages. It said, their countries will support Israel in its efforts to defend itself and its people against such atrocities. These leaders said, they recognize the legitimate aspirations of the Palestinian people, but Hamas does not represent those aspirations as it offers nothing for the Palestinian people other than more terror and bloodshed.

- **<><><>NET/0436 HRS**

-

**KGS TSP-I 09.10.2023**

**PREZ-TANZANIA PREZ**

President Droupadi Murmu received her Tanzanian counterpart Dr Samia Suluhu Hassan at Rashtrapati Bhavan today evening. The President also hosted a banquet in her honour. Welcoming her, President Murmu recalled India's centuries old friendship with Tanzania, which is based on a rich history of cultural and trade relations between the people and the shared struggle against colonialism. She said that the presence of the Indian diaspora for over 200 years in Tanzania is testimony to Tanzania's warm hospitality and inclusive culture. The President was pleased to note that under the

leadership of President Hassan, the bilateral relations have grown considerably in recent years. There has been comprehensive progress in all areas, including in bilateral trade, investments in key sectors of Tanzanian economy, development partnership, defence, and maritime cooperation. The President said that Tanzania is India's biggest development partner in Africa. She expressed confidence that in the coming years, the newly opened IIT Madras Zanzibar campus will become a technical education hub in Africa. President Murmu noted that as countries of the Global South with similar goals and challenges, today India and Tanzania are supporting each other in international platforms and advocating for the priorities of the developing world, including for reform of multilateral organizations. In this context, she expressed satisfaction that the African Union was made a permanent member of the G20 during India's Presidency. Both leaders agreed that elevation of the India-Tanzania relationship to a 'Strategic Partnership' during this visit would benefit the people of both countries.

- **<><>ANUPAM/2115**